RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి45 పేజీలు 04 బుధవారం 30 జులై 2025

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

## యాప్‌లో అప్‌లోడ్ చేయండి..

### తప్పుచేసిన వారికి సినిమా చూపిస్తా..!

మన సాక్షి గొంతుక డెస్క్ త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం.. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే ఆ యాప్‌లో నమోదు చేయవచ్చు అన్నారు.. పలానా వ్యక్తి, పలానా అధికారి.. వారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలు కూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీ కూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆ కంప్లైంట్ ఆటోమేటిగ్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోందన్నారు.. అయితే, ఆ ఫిర్యాదులపై మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా పరిశీలన చేస్తాం అని వెల్లడించారు.. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు.. ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయొచ్చు.. ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని మరోసారి వైఎస్ జగన్ హెచ్చరించారు.



## ఐటీఆర్ గడువు పొడిగింపు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆదాయపు పన్నురిటర్నుల దాఖలు విషయంలో ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు గడువును పొడిగించింది. 2025 జులై 31తో గడువు ముగియనుండగా.. సెప్టెంబర్ 15 వరకు పన్ను చెల్లింపుదారులకు అవకాశం కల్పించింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.






## 72 గంటల దీక్ష చేస్తా

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4,5,6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు

# ఆంధ్రా గో బ్యాక్..

## ఫిలిం ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

మన సాక్షి గొంతుక డెస్క్ ఫిలింఛాంబర్లోఉద్రిక్తతచోటుచేసుకుంది. పైడి జయరాజ్ ఫొటో చిన్నదిగా పెట్టారనితెలంగాణ వాదులుఅభ్యంతరంవ్యక్తంచేశారు. నిర్మాతల మండలి లోపలికి చొచ్చుకుని పోయేందుకు తెలంగాణ వాదులు యత్నించారు . ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ తో పాశం యాదగిరి గొడవకు దిగారు , ఆంధ్రా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు . దీంతో తెలుగు ఫిలిం ఛాంబర్ వద్ద పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది .





## కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్..

మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ ఎందుకు క్లారిటీ ఇవ్వట్లేదు..? సీఎం రమేష్ ఇంటికి వెళ్ళలేదు, బిజెపితో కుమ్మక్కు కాలేదు అని ఎందుకు క్లారిటీ ఇవ్వడం లేదు.. అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీకి, మా పార్టీకి ఒక శాతం ఓట్ల తేడా మాత్రమే అని కేటీఆర్ అన్నారు.. మరి లోక్ సభ ఎన్నికల్లో మీరు మీ పార్టీ బీజేపికి ఓట్లు వేయించింది నిజమా..?కాదా..? ఈ ప్రశ్నలకు కేటీఆర్ గుండెపై చేయి వేసుకుని సమాధానం చెప్పాలి.. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం.. ఎన్ని అబద్ధాలు చెప్పినా.. కొద్దీ రోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు.




## డెబిట్ కార్డ్ సైజ్‌లో స్మార్ట్ రైస్ కార్డులు..

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రం 60 శాతం రైస్ కార్డులకు సహాయం అందిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. 16 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చాయని.. కొత్త 9 లక్షల మందికి పైగా కొత్త కార్డులు వచ్చాయన్నారు. కోటి 45 లక్షల 97 వేల..కు పైగా కార్డులు ప్రస్తుతం కొత్త కార్డులతో కలిపి ఉన్నాయని స్పష్టం చేశారు. 4 కోట్లకు పైగా సభ్యులకు కార్డుల సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఎక్కడా నాయకుల ఫొటోస్ లేకుండా కార్డులను డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల యజమాని ఫోటో మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. డెబిట్ కార్డ్ సైజ్ లో స్మార్ట్ రైస్ కార్డు ఇస్తున్నామని చెప్పారు. క్యూ ఆర్ కోడ్ సహాయం తో అనుసంధానం అయ్యి ఉంటుందన్నారు.




## కలిసి పనిచేద్దాం

మన సాక్షి గొంతుక డెస్క్ పరస్పరం లాభదాయకత ప్రాతిపదికగా కలిసి పనిచేద్దామని సింగపూర్ అధ్యక్షుడు సింగపూర్ అధ్యక్షుడు ధర్మణ్ షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.సింగపూర్ పర్యటనలో భాగంగా సింగపూర్ అధ్యక్షుడితో పాటు సింగపూర్ అధ్యక్షుడితో భేటీమాజీ ప్రధాని ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్తో వేర్వేరుగా భేటీ అయ్యారు.ఈ సమావేశాల్లో కలిసి పనిచేయడంపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమీ కండక్టర్లు, అమరావతి అభివృద్ధి, అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. బాబు ప్రతిపాదనలను సాను కూలంగా పరిశీలిస్తామని సింగపూర్ నేతలు చెప్పినట్లు సమాచారం.

# కల్వకుంట్ల కవిత మద్దతు కోరిన

# వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ...



ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 29 మన సాక్షి గొంతుక కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ప్రస్తుతం జరగబోవు స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకునేలా వికలాంగులకు మద్దతుగా నిలవాలని కోరుతూ వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ బృందం కల్వకుంట్ల కవితను జూబ్లీహిల్స్ లో ఆమె నివాసంలో కలిసింది. ఈ సందర్భంగా సాధన కమిటీ చైర్మన్ ఎండి షఫీ అహ్మద్ ఖాన్ వైస్ చైర్మన్ దైనం పల్లి కార్జున్ నేతృత్వంలోని బృందం పలు అంశాలు కవిత దృష్టికి తీసుకెళ్ళింది రాజస్థాన్ తమిళనాడు చత్తీస్గడ్ రాష్ట్రాల్లో వికలాంగులు ఎన్నికల్లో పోటీ లేకుండానే కమ్యూనిటీ పద్ధతి ప్రకారం గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తున్నారని వివరించారు సాధన కమిటీ ముఖ్య సలహాదారులు తుడుం రాజేందర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇదే సరైన సమయం ప్రస్తుతం జరిగే పంచాయతీ ఎన్నికల సందర్భంగా నే వికలాంగులకు అవకాశం కల్పించాల్సిన ప్రాధాన్యతను కల్వకుంట్ల కవితకు వివరించారు స్పందించిన కవిత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బీసీల రిజర్వేషన్ ఎలా అయితే సాధించాము ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి అలాగే వికలాంగులకు పంచాయతీలో ప్రాతినిధ్యం సాధనకు మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలన్నారు అప్పుడే వికలాంగులకు ఆత్మగౌరవంతో పాటు సమస్యల పరిష్కారంలో ముందు ఉంటారని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడంలో ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొంటానని వెల్లడించారు కల్వకుంట్ల కవితను కలిసిన వారిలో సాధన కమిటీ నాయకులు తాళ్ల బాబురావు మన్నే పోచయ్య శ్రీకాంత్ రెడ్డి వెంకన్న నరసింహులు తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ పట్టణ పారిశుద్ధ్యం పట్ల

ముస్తాబాద్ మన సాక్షి గొంతుతో ప్రతినిధి ఏర్పుల రాజు

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతిలో పట్టణ పారిశుధ్యం పట్ల %జూ% గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,మెంగని మహేందర్,మీస శంకర్,చిట్టినేని శ్రీనివాస్ రావు,పద్మ, దీటి సత్యం, కాసోడి రమేష్, వరి వెంకటేష్,ఒరగంటి సత్యం, బుర్ర శ్రీనివాస్, పున్నం అనిల్,మద్దికుంట రమేష్, దారవేని రాజు తదితరులు పాల్గొన్నారు




మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని/ కార్పొరేషన్.ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్ చైతన్యపురి కాలనీలో వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రధాన వీధులలో మరియు రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను పిచ్చి మొక్కలను బ్లేడ్ టాక్టర్ మరియు జెసిబిల సహాయంతో తొలగించి నీటి నిల్వ ప్రదేశాల్లో దోమల వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం మరియు కాళీ ప్రదేశాల్లో చెత్తను తొలగించి చెత్తను మున్సిపల్ కార్పొరేషన్ ట్రాలీలో వేయాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకట్ స్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సాయి ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకుడు ఆడెపు శ్రీనివాస్ మరియు ఆర్పీలు కాలనీ వాసులు సంతోష్ తిరుపతి సంపత్ రవి తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వామి దేవాలయం ప్రత్యేక అభిషేకం

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ 22వ డివిజన్ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రత్యేకంగా మంగళవారం రోజు ఉదయము అయ్యప్ప స్వామికి పంచామృతల అభిషేకాలు నిర్వహించారు ఈరోజు ప్రత్యేకంగా మంగళవారం శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున నాగుల పంచమి బ్రహ్మదేవుడు ఆదిశేషుల అనుగ్రహించిన రోజు అన్నమాట నాగుల చవితి నాగుల పంచమి నాడు సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారి అశోక్ శర్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అభిషేకాలు మధ్యాహ్న అన్నదానము సాయంత్రము పడిపూజ నిర్వహించారు భక్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి పల్లె శ్రీనివాస్ యాదవ్ ఆడే పు.రాజేశం ఉప్పరి రమణయ్య కనుక మెడల ప్రణీత్ నర్సింగరావు గుడిపల్లి గోవర్ధన్ రెడ్డి ఆడవెల్లి సోమిరెడ్డి కొయ్యడ కొమరయ్య రమేష్ అల్లి రాజు. తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలల్లో రాజకీయాలు తగవు..

### యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జులై 29 హైదరాబాద్ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నిత్యం పత్రికల్లో ప్రసార మధ్యమాల్లో, సోషల్ మీడియా లో కనిపించడం కోసం తనకు నచ్చినట్లు మాట్లాడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడమే టార్గెట్ గా పెట్టుకుని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నోటికి వచ్చినట్లు అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని ఆయన తీరు చూస్తుంటే హుజురాబాద్ ప్రజలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తి విమర్శించడం తగదని కాంగ్రెస్ కు బి ఆర్ ఎస్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపించిందని కెసిఆర్ కేటీఆర్ మెప్పుకోసం మరియు ఏదో ఒకటి మాట్లాడి నిత్యం వార్తల్లో ఉండాలని కౌశిక్ రెడ్డి పిచ్చిపిచ్చిగా నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ప్రజలను మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ చేసి చస్తానని గెలిచిన కౌశిక్ రెడ్డి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాల వసతులలో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడమే కాకుండా గత బిఆరెస్ ప్రభుత్వం కంటే అదునాతన సౌకర్యాలు అందిస్తుంటే అది చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నవని ప్రభుత్వం పట్ల లేని పోనీ నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.



# రైతు లేనిదే రాజ్యం లేదు

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా. రామగుండం నియోజకవర్గం. మండలం పాలకుర్తి..రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ రాజ్ ఠాకూర్ ఇప్పటికీ అండగా ఉంటారు

పాలకూర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే గారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ , గ్రామ రైతులతో వ్యక్తిగతంగా భేటీ అయ్యారు

ఈ సందర్భంగా ఆమె గ్రామ పొలాలను సందర్శించి, రైతుల సాగు పరిస్థితులు, పంటల ప్రగతి, నీటి వనరులు, మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు

. రైతుల సమస్యలను ఎంతో ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే నివేదించబడతాయని ఆమె హామీ ఇచ్చారు

రైతులు ఈ కార్యక్రమానికి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

గ్రామంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, మనాలి ఠాకూర్ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి అనుకూల చర్యలు తీసుకోవాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


### స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు

## ప్రాతినిధ్యం కల్పించాలి..



ఖిల్లా ఘన్పూర్ మండల్ 29 జూలై (మనసాక్షి గొంతుక ): విక లాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో తమిళనాడు చత్తీస్గడ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎమ్మార్వో ను స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. సమర్థవంతంగా అమలు అవుతాయని ఎం ఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోటా ప్రకారం అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా ప్రభుత్వానికి సిపార్స్ స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఎమ్మార్వోను కోరింది కార్యక్రమంలో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ కన్వీనర్ మద్దిలేటి టౌన్ అధ్యక్షురాలు మహేశ్వరి జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ జిల్లా కార్యదర్శి సుశీలమ్మ జిల్లా సహాయ కార్యదర్శి రాంలీ శ్రీరంగాపూర్ మండలం అధ్యక్షురాలు గోవిందమ్మ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.





### నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు

## నీటిని విడుదల చేసిన మంత్రులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ జలాశయం నుండి నీటి క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన నీటిపారుదల %ఽ% పౌర సరఫరాల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు నల్గొండ ఇంచార్జ్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి నాగార్జున సాగర్ జలాశయం నుండి నుండి దిగువకు నీటిని విడుదల చేశారు.

# మూర్తి సార్ జీవితం ఆదర్శప్రాయం

## ఘనంగా పదవి విరమణ కార్యక్రమం





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలో లిమ్రా గార్డెన్ లో మంగళవారం పోచన్నపేట ప్రధానోపాధ్యాయులు డివిఎల్ఎన్ మూర్తి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టారన్నారు.అత్యంత విలక్షణంగా, తన పుట్టిన ఊరిలోనే విద్యను అభ్యసించి, అదే ఊరిలో ఉపాధ్యాయుడిగా సేవ చేసి, అదే ఊరిలో పదవీ విరమణ పొందడం ఆయన జీవితంలోని అసాధ్యమైన సాధనగా చెప్పవచ్చు.అందుకే ఆయన జీవితం ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మూర్తి శాలువా కప్పి, సన్మానించారు. పలు హృదయస్పర్శక పాటలు, కవితలు, నాటికలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మూర్తి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన భవిష్యత్తు జీవితం శాంతియుతంగా, ఆనందంగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు. ఈయన ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. తోటి ఉపాధ్యాయులు, విధ్యాశాఖ సిబ్బంది పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. బచ్చన్నపేట మండలానికి చెందిన జర్నలిస్టు లు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చం అందించారు.ఈ కార్యక్రమంలో బాలమణి, పాఠశాల ఉపాధ్యాయుల ఝాన్సీ,రత్నా దేవి ,సంధ్యా రాణి, గిరీష్, స్పందన,మంజుల,ఆంజయ్య, బాలా రెడ్డి , యాదగిరి, రాజకుమార్, శశిధర్ రాజు ,శిరీష , కరుణాకర్, నాగేశ్వర్, వివేక్ విద్యార్థులు పాల్గొన్నారు.





## పానాది భూమి ఇవ్వాలని దాడి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం వ్యవసాయ భావి వద్ద పట్టాభూమి నుండి పానాది ఇవ్వాలని కక్షతో నలుగురు వ్యక్తులు ఇంటిలోకి వెళ్లి దాడి చేసిన సంఘటన మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం.. ఇటకాలపల్లి గ్రామానికి చెందిన రైతుఆత్కూరి లింగయ్య కు చెందిన 34 గుంటల పట్టాభూమి నుండి పానాదికీ భూమి ఇవ్వాలని, గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు వ్యక్తిగత గొడవలు చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పానాది భూమి అడిగితే ఎందుకు ఇవ్వడం లేదని ఇంటిలోకి వచ్చి నానా దుర్భాషలాడుతూ దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు ఆత్కూరి లింగయ్య వెల్లడించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా వికలాంగుల పెన్షన్ 6000 ల కు పెంచాలని వృద్ధులు వితంతులు ఒంటరి మహిళా బీడీ గీత నేత కార్మికులు మరియు డయాలసిస్ సిస్ రోగులకు 4000 పెన్షన్ పెంచాలని కాండరాల క్షినత కలిగిన వారికీ 15000 పెంచాలని, వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల జనగామ జిల్లా సానహాక సదస్సుకు ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ , ఎంఎస్పి,ఎం ఎస్, మరియు అనుబంధ సంఘాల నాయకులు బచ్చన్నపేట మండలం నుండి ఎంఎస్పి మండల ఇంచార్జి పాకాల కుమారస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల కో ఇంచార్జ్ ఆల్వాల విజయ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో అధిక సంఖ్య లో జనాలను తరలించడం జరిగింది. ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పెన్షన్ లు పెంపుకొరకు హామీలు ఇవ్వడం జరిగింది గత 19 నెలల నుండి నిర్లక్ష్యం చేస్తూ నూతన పెన్షన్ లు, పెన్షన్ లు పెంచిన దాకలు లేవు కావున ఈ ప్రభుత్వం పెద్దమనసు పెట్టి పెన్షన్ లు పెంచి నూతన పెన్షన్ లు మంజూరు చేయాలనీ కోరుచున్నాము, ఇవ్వని యెడల ఈ ఒక్క ఉద్యమని గౌరవ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చెప్పాడుతాం ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఎంఎస్పి నల్ల అంజయ్య, ఎంఎస్పి ఆల్వాల రాజు మాదిగ, చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్, సాయి, వంశీ, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇది పేదల ప్రభుత్వం....సమతా ప్రకాష్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా బారాసోను ఇస్తుంది ఇది పేదల ప్రభుత్వమని... మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం హర్షనేయమని గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ది అని అన్నారు.. ఈ సందర్భంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం కార్డులు లబ్ధిదారులకు సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని..3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దర్శని కథ నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు గతంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఆమోదించి పేద ప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందన్నారు అటువంటి సన్న బియ్యం పేదలకు ఎంతో సంతోషముగా ఆత్మగౌరవంతో లబ్ధి పొందుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు.. మహేశ్వరం నియోజకవర్గం లో ఇంకా ఎవరైనా... లబ్ధిదారులు ఉంటే.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు పేద ప్రజలందరికీ అండగా.. నిలుస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.. అని సమత ప్రకాష్ తెలియజేశారు

## మూసాపేటలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 29 హైదరాబాద్ మూసాపేట్ ఆంజనేయ నగర్ లో 2000 గజాల ప్రభుత్వ పార్కు స్థలాన్ని ఆక్రమించిన యాసిన్ పై స్థానికులు హైడ్రా కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం రంగ ప్రవేశం చేసిన హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. ఈ కూల్చివేతలను అక్కడే ఆక్రమించుకున్న ఆక్రమణదారులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. హైడ్రా సూచనలతో కూకట్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆక్రమించిన ఆక్రమణదారులను చెదరగొట్టారు. హుడా లే అవుట్ ప్రకారం పార్కుగా కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపిన హైడ్రాధికారుల సూచనతో మంగళవారం ఆక్రమణలు తొలగించారు.

## ఆగస్టు 1 న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయండి...



మన సాక్షి గొంతుక /తొర్రూర్ జూలై 29. యు ఎస్ పి సి మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆగస్టు 1న జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం తొర్రూర్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణలో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ఖ్రూజ% జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు మురళీకృష్ణ, %ౡుఖీ% ఉపాధ్యాయ బాధ్యులు సూరం ఉపెందరర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఐదు పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, పిఆర్సి ని అమలు చేయాలని బదిలీతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని, జీవో నెంబర్ 25 సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో సరిపడ ఉపాధ్యాయులు ఉండాలని, సిపిఎస్ రద్దు చేయాలని అదేవిధంగా పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %ఖ్రూజ% నాయకులు కొండ నాగమల్లయ్య, కొండం జనార్ధన్, పులిపాటి తిరుమలేష్, కొలుపుల శ్రీను, ఈదురు రమేష్, బొమ్మెర కృష్ణ, దర్గయ్య, సబియాభాను , వెంకటేశ్వర్లు ,చైతన్య, జ్యోతి, వంశీకృష్ణ, వెంకన్న, రవీందర్ రెడ్డి, రంజిత్ కుమార్, రాజన్న, రజనీకాంత్, సంపత్, రమేష్, సునీత , బాలు నాయక్, శేఖర్, కోట జనార్ధన్, రవీందర్నాయక్, కోట వెంకటేశ్వర్లు, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన తుంగతుర్తి రవి

మేడిపల్లి/ మన సాక్షి గొంతుకపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను,విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను,నిత్యం పెడుతున్న ఆహార పట్టికను,తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనా లో భాగంగా తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ,నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని,పాఠశాల ప్రిన్సిపాల్ సీసీ కెమెరాలు ఏర్పాటు ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్,వాటర్ ట్యాప్స్,శానిటేషన్,ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి,ప్రణయ్, నాగరాజు,శ్రీకాంత్, ఉపేందర్,సాయి,అజయ్ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు




## ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన పత్యేకతనిఖీలు

### చేపట్టిన జోగులాంబ జిల్లా ఆర్టిఏ అధికారులు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 29 విజయ భాస్కర్ గద్వాల మరియు మల్దకల్ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేస్తూ,బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు... నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టీఏ అధికారులు.స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టీఏ అధికారులు రాములు



## అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఫైర్ వింగ్ సీఐఎస్ఎఫ్ యూనిట్ బీడీఎల్ భానూర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది కిషన్ సమన్వయంతో ప్రత్యేక మాక్ డ్రిల్ చేపట్టి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళ్లకు కట్టినట్టుగా చూపించారు. కార్యక్రమం ఏర్పాటుపై పాఠశాల ప్రిన్సిపల్ సునీత అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫైర్ డిప్యూటీ కమాండెంట్ శ్రీరామ్ తేజస్వి, అసిస్టెంట్ కమాండెంట్ అర్షద్ అలీ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల నిరీక్షణకు... ప్రజా ప్రభుత్వం అండ



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరులక సమావేశంలోరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్ ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర పక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి పేద కుటుంబానికి చేయూతనందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు.



## మహా..ప్రబో గద్వాల డిపోలో బస్సులు పెంచండి.

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 29 విజయభాస్కర్జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంనుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సుల అవస్థలు తప్పడం లేదు?? అలాగే స్కూల్ కాలేజ్ టైంలో సాయంకాలం పూట విద్యార్థులు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం అందరికి తెలిసిందే!!దీనికి ఉచిత బస్సు ఎఫెక్ట్ అంటారా? లేకపోతే స్కూల్ కాలేజ్ టైంలో బస్సులో లేకపోవడం ఏంటి అని విద్యార్థులు ఇతరత్రా వారు అనుకుం టున్నారు. వెంటనే బస్సులు పెంచి.. టైం టు టైం నడపాలని విద్యార్థులు దూర ప్రాంతాల ప్రయాణికులు సంబంధించిన అధికారులను కోరారు.



## 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు (వెనుకబడిన తరగతులకు) కనీసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని,అన్ని రాజకీయ పార్టీలను గట్టిగా డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలో పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన,రాష్ట్రంలోని బీసీ వర్గాలు పౌరసేవలు,రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ,వారికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడంలో అధికార,విపక్ష పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం,తర్వాత మర్చిపోవడం అధికారి పార్టీల ధోరణి అయిపోయింది.ఈసారి బీసీ సమాజం మోసపోవడం లేదు.రాజకీయ పార్టీలన్నీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పుడే మేము మద్దతు ఇవ్వడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఇప్పటికే పలు రాష్ట్రాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని గుర్తుచేసిన ఆయన,తెలంగాణలోనూ అదే తరహాలో ముందడుగు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీల సామూహిక శక్తిని చాటిచెప్పే అవకాశమని పేర్కొన్నారు.బీసీ సంఘాలు,నేతలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



## వరంగల్ ఎంజీఎం లో టెండర్ విధానాన్ని రద్దుచేసి కర్పొరేషన్ రూపకంగా తీసుకోవాలి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఎంజీఎం పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ శానిటేషన్ పేషెంట్ కేర్ మూడు విభాగాల కార్మికుల జీతాల పెంపు ఉద్యోగ భద్రత టెండర్ విధానాన్ని రద్దు చేసి అందర్నీ కార్పొరేషన్ రూపకంగా తీసుకోవాలి.ప్రతి ఒక్కకార్మికుడికి జీతాము పేస్లిప్ ఇవ్వాలి మొదలగు సమస్యల పరిష్కారం గురించి తెలంగాణ ప్రభుత్వ హాస్పిటల్లలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ శానిటేషన్ పేషెంట్ కేర్ మూడు విభాగాల కార్మికుల సమస్యల పరిష్కారం గురించి ప్రతి ఒక్క జిల్లా నుండి ఇద్దరి కార్మికుల చొప్పున పాల్గొని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహకి మర్యాదపూర్వకంగా లెటర్ రుపకంగా మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ నుండి గొర్రె నాగరాజు,నడిగట్టు విజయ్,టీ.మహేష్ అలాగే ఇతర జిల్లాల హాస్పిటల్ నాయకులు నరేష్,సైదన్న,అనిల్ కుమార్,రమక్క,నాగరాజు,గడ్డం మహేందర్ మొదలగు కార్మికులు పాల్గొని మంత్రికి లెటర్ ఇవ్వడం జరిగినది.లెటర్ తీసుకున్న మంత్రి సానుకూలంగా స్పందించి మాకందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు.త్వరలోనే జీతాలు పెంచి టెండర్ విధానాన్ని రద్దు చేసి అందరినీ కార్పొరేషన్ రూపకంగా రిక్రూమెంట్ చేస్తామని హామీ ఇచ్చినారు.

## నాల్గవ తరగతి ఉద్యోగులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఎన్ హెచ్ ఎం లో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని గత 3 సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిన ఫలితం రాలేదు.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం15,600రూపాయలు రావాల్సి ఉన్నప్పటికీ కేవలం 10,400 ఇవ్వడం కరెక్ట్ కాదని నాలుగవ తరగతి ఉద్యోగులకు అన్యాయం చేశారని వెంటనే ఉద్యోగులకు న్యాయం చేయాలని,ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జూలై 26న మహాధర్నా నిర్వహించటం జరిగింది.కానీ ఇది జరిగి ఇప్పటికీ మూడు రోజులు అవుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.వెంటనే నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.ఎన్ హెచ్ ఎం లో అధికారులు ఈ సంస్థలో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఇందులో కొంత మందికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జీతాలు చెల్లిస్తూ కింది స్థాయి 4వ తరగతి ఉద్యోగులకు మాత్రం వారి పొట్ట కొడుతూ శ్రమదోపిడికి గురిచేయుచున్నారని వారు విమర్శించారు.తక్షణమే జీవో నెంబర్1195లో నాలుగో తరగతి ఉద్యోగులకు15,600 తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.




# రెండో విడత బట్టల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామాల్లో ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో విద్యార్థుల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ, ఈ విద్యా సంవత్సరం లో రెండవసారి రెండవ జత యూనిఫార్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంతోషదాయక ఘట్టం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శోభా మరియు మహిళా సంఘం అధ్యక్షులు రజిత హాజరుతో మరింత వైభవోపేతంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మానాయక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను మనవి చేశారు. ఆయన పేర్కొన్న ముఖ్యమైన సౌకర్యాలు: ప్రతి ఉదయం 9 గంటలకు ఆరోగ్యానికి ఉపయోగకరమైన రాగి జావా, బిస్కెట్లు ఒక రోజు తప్పించి ఒక రోజు గుడ్లు ౧ పోషకాహారంతో నిండి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ౧ విద్యలో ఎలాంటి ఆర్థిక భారము లేకుండా చక్కటి మధ్యాహ్న భోజనము ౧ రుచికరంగా, శుభ్రంగా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ౧ విద్యతో పాటు ప్రతిభకు వేదిక గుణాత్మక విద్య ౧ విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకై బలమైన పునాదిఈ సదుపాయాలన్నీ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే లభ్యమవుతున్నాయని, అందుకే గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తు బాటలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతో చురుకుగా పాల్గొని, విద్యార్థుల ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లల చిరునవ్వులు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి.




# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ట్రాఫిక్ పోలీస్ అధికారుల తనిఖీలు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 29 విజయభాస్కర్గద్వాల పట్టణం పాఠశాల బస్సులు ప్రమాదాలు గురి చేస్తుడంతో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తన ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి ప్రైవేట్ స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ సర్కిల్ నందు జిల్లాలోని పై అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్ బస్సులపై ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్కటి తగ్గిన కేసులు తప్పవన్నారు.ప్రైవేట్ పాఠశాల చెందిన బస్సులో 40 సీటింగ్ కెపాసిటీ ఉంటే అందులో 50 మంది విద్యార్థులను ఎక్కించి తీసుకెళ్తున్నారు.కెపాసిటీకి మించి విద్యార్థులను తరలించడంతో కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగుతాయని అన్నారు.నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ బస్సులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపండి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి గారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.ప్రజాప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో నాగుల పంచమి పూజలు

మన// సాక్షి/ గొంతుక //గోదావరిఖని//పారిశ్రావ ప్రాంతము కార్పొరేషన్ నాగుల పంచమి ప్రాముఖ్యత శ్రావణమాసం శ్రద్ధ పంచమి రోజున నాగుల పంచమి అంటారు బ్రహ్మదేవుడు ఆదిశేషుని అనుగ్రహించిన రోజు అన్నమాట నాలచవితి మాదిరిగానే నాగుల పంచమి నాడు నాగదేవతకు పూజించి పుట్టలో పాలు పోస్తారు నాగుల పంచమి రోజు నాగదేవతల పూజించిన వారికి పుట్టలో పాలు పోస్తారు నాకు పంచమి రోజున నాగ దేవత పూజించిన వారికి సంవత్సరం పొడుగునా ఏ సమస్య లేకుండా అన్ని సమస్యలు నెరవేరుతాయి అని అంతా అనుకూలంగా ఉంటుందని చతుర్ముఖ బ్రహ్మ వరకు రాయి రప్ప చెట్టు చీమ వరద నీరు నిప్పు అన్నిటి అందరిలోనూ దేవాని దర్శించే విశిష్టతవైన సంస్కృతి హిందువులందరి దృష్టిలో పాము కూడా పరమాత్మ స్వరూప వేయి పడగల ఆదిశేషులు విష్ణుమూర్తికి పాన్పు వాసవి పరమేశ్వరి కంఠాభరణం వినాయకుడికి నాగ యజ్ఞోపవీతుడు దాంతో సకల దేవతలకు వేడుకుంటారు ఈరోజు ఉత్సాహంగా జరుపుకుంటారు సుఖ సంతోషాలు అనుభూతి కి వస్తాయి

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా బారాసోను ఇస్తుంది ఇది పేదల ప్రభుత్వమని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం హర్షనేయమని గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్నిది అని అన్నారు.ఈ సందర్భంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి 46వ డివిజన్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం కార్డులు లబ్ధిదారులకు సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని 3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దర్శని కథ నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు.గతంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఆమోదించి పేద ప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు.దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందన్నారు.అటువంటి సన్న బియ్యం పేదలకు ఎంతో సంతోషముగా ఆత్మగౌరవంతో లబ్ధి పొందుతున్నారని వస్కుల శంకర్ తెలియజేశారు.46వ డివిజన్ లో ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే పేద ప్రజలందరికీ అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.అని వస్కుల శంకర్ తెలియజేశారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీ ఏర్పాటు






మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ కార్యాలయంలో, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ రాజ భూపాల్ సహకారంతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందెల శ్రీరాములుని మరియు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ"పార్టీని మరింత బలపరిచే దిశగా కృషి చేయాలని, వచ్చే ఏ ఎన్నికలైనా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసేలా ముందుకు సాగాలని" పిలుపునిచ్చారు.నూతనంగా నియమితులైన బాధ్యతలు:కార్పొరేషన్ ఉపాధ్యక్షులు: క్యారగారి అరవింద్, గుజ్జుల పద్మారావు, అగ్రిసెట్టి సైదులు, ఎ. నర్మదా ప్రధాన కార్యదర్శులు: రావుల మల్లేష్, కొంతం మురళీధర్ రెడ్డికోశాధికారి: అర్చనకార్యదర్శులు: ఎం. ప్రవీణ్ గౌడ్, చైతన్య శెట్టి, ఎస్. రామచందర్, పి. పద్మజకార్యవర్గ సభ్యులు: మోర మహేందర్, వి. మౌనిక, సిహెచ్. స్నేహ, బి. అభిలాష్ రెడ్డి, బిల్లీ గణేష్, కే. కుమార్, దారా సంతోష్, ఎస్. లక్ష్మణ్, గడ్డం మధుతేజ నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నడిగూడ యాదగిరి, కార్పొరేటర్లు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, నవార్ శ్రీనివాస్ రెడ్డి, మంగపతి నాయక్, చిత్రం శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పెరముని నరేష్ యాదవ్, ఈరంకి వేణు గౌడ్ శ్రీనివాస్ నాయక్, మీనాక్షి, తీగల సురేందర్ రెడ్డి, రంగనాథ్, గణేష్ గౌడ్, అంతడుపుల మహేందర్, బంగారు రాహుల్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:క్యాతన్ పల్లి జూలై 29. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని రామాలయం, శిరిడి సాయిబాబా ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, విజయగణపతి ఆలయాలలో భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మహిళా భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే నాగుల పంచమి రోజున నాగదేవతను పూజిస్తే దేవత అనుగ్రహం పొదందమే కాకుండా అనేక రకాల దోషనివారణ జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. సర్ప దోషం ఉన్నవారు నాగ పంచమి రోజున నియమ నిష్ఠలతో పూజలు చేస్తే రాహువు కేతువులనుండి చెడు ప్రభావం ఉండదని వేద పండితులు పేర్కొన్నారు.

## ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని

### లోక్ సభలో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి 2,800 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు ప్రతిపాదనను ఆమోదించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ ప్రశ్నించారు.ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణతో పాటు,తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తినిస్తాయని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ స్పందిస్తూ,ప్రామాణిక జీసీసీ మోడల్ను మాత్రమే కేంద్రం ఆమోదిస్తోందని తెలిపారు.రాష్ట్రం సూచించిన హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం పథకంలో లేనందున,ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.ఈ సందర్భంగాఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ...రాష్ట్రం తరపున మరిన్ని అంశాలు లేవనెత్తుతూ కేంద్రం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విధానాల్లో మార్పులు చేయాలని అభ్యర్థించారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం తరపున 2,800 ఎలక్ట్రిక్ బస్సుల ప్రతిపాదన కోరారు.హైబ్రిడ్ జీసీసీ మోడల్ ద్వారా ఉపాధికి మద్దతు కల్పించాలన్నారు.సిఈఎస్ఎల్ ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# కృంగిన క్యాతన్ పల్లి పై ఓవర్ రోడ్డు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి జులై 29 క్యాతన్ పల్లి రైల్వే గేట్ వద్ద నిర్మించిన పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన కొన్ని నెలల్లోనే బిజోన్ నుండి మంచిర్యాలకు వెళ్ళే దారిలో రోడ్డు కృంగి పోవడంతో కాంట్రాక్టర్ పనిలో చూపిన నైపుణ్యత లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇటీవల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రైల్వే పై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించి త్వరలోనే వీధి దీపాలను సైతం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ ఇప్పటికీ వీధి దీపాలు ఏర్పాటు చేయకపోగా ఇంతలోనే రోడ్డు కృంగి పోవడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోడ్డుపై నిర్మించిన ఫుట్పాత్ పై కూడా పగుళ్లు ఏర్పడటంతో సదురు గుత్తేదారు త్వరగా పని ముగించుకోవాలనే తపన తప్ప నాణ్యత పై దృష్టి పెట్టలేదని స్పష్టంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా కృంగిన రోడ్డుపై వెంటనే మరమ్మతులు చేపించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



## విప్లవ నాయకురాలు కంది రాజనర్సక్కకు నివాళు లర్పించిన సీపీఐ, పలు రాజకీయ పార్టీల నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 29.రామకృష్ణాపూర్ సిపిఐ మాజీ ఎంపీటీసీ కంది రాజనర్సక్క అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా, పట్టణ నాయకులు రాజనర్సక్క నివాసంలో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె భర్త కంది రాజరత్నంతో కలిసి సింగరేణిలో మహిళా లోకంలో విప్లవాత్మక జ్వాలలు లేపి మహిళలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించందన్నారు. నేడు ఆమె మరణం పార్టీకి తీరని లోటని అవేదన వ్యక్తం చేశారు నాయకులు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు, ఏఐఎఫ్టియు, ఎస్జీఎల్బికెఎస్, ఆర్సిఎస్, పిఓడబ్ల్యు, పి.డి.ఎస్.యు నాయకులు, మహిళా నాయకురాలు నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## రిపోర్టర్ ఆంజనేయులును పరామర్శించిన
# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





మన సాక్షి గొంతుక.షాద్‌నగర్, జులై 29:కొత్తూరు మండలానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సోమవారం ఆయన స్వగ్రామమైన కోళ్లపడకల్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఆంజనేయులు గౌడ్‌తో మాట్లాడి సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు మాదారం నర్సిములు గౌడ్, గోపాల్ గౌడ్, యువ నాయకులు శివాచారి, నరేందర్ రెడ్డి, శ్రీను గౌడ్, సాగర్, అంజి తదితరులు పాల్గొన్నారు.




## మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కాలేజీలో హెల్త్ క్యాంప్

మన సాక్షి గొంతుక ప్రతినిధి : బెల్లంపల్లి, జూలై 29. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలో ప్రముఖ వైద్యులచే ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధిగాంచిన డాక్టర్లు జగదీష్ నాయుడు,ఎమర్జెన్సీ ఫిజీషియన్ అంజయ్య, కంటి వైద్య నిపుణులువిద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలులయన్ అరుణ సుందరి, కార్యదర్శిలయన్ ఆదర్శ్ వర్ధన్ రాజు,లయన్ డి. నారాయణ రావు,లయన్ కె. నర్సయ్య,లయన్ తిరుపతి రెడ్డి,లయన్ జయచందర్,పాఠశాల ప్రిన్సిపాల్ నీలు,పాఠశాల సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాల్ కేంద్రంలో తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని లో తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాల్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఉచిత వైద్యాని వినియోగించుకున్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్, ఆధ్వర్యంలో 300 మంది రోగులకు షుగర్, బిపి, థైరాయిడ్, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తత్వ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ.. తత్వ హాస్పిటల్ 24 గంటలు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ దినేష్ , డాక్టర్ సుమలత , డాక్టర్ నాగేష్ , డాక్టర్ రానా, డాక్టర్ నీరాంక్, ల్యాబ్ టెక్నీషియన్ మంద రమేష్ ,వైద్య సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పల్లా ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం హైదరాబాదులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండల మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు ,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా ను కలిశారు. అనంతరం వారు బచ్చన్నపేట మండలంలో వర్షాలు పడక చెరువులు ,కుంటలు ఎండిపోయాయని మండలంలో ఉన్న అన్ని చెరువులు నింపాలని ఎమ్మెల్యేను వారు కోరారు. మండలంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు , మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ , మాజీఎంపీటీసీ లలిత నర్సిరెడ్డి గుర్రాల , కాళ్ల రవి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు ఎండి జావిద్, మండల కోఆప్షన్ మాజీ ఎండి షబ్బీర్, రామ బ్రహ్మం, ఎండి అజీమ్, మూషిని గురగాయ, సూర్య పాల్గొన్నారు

## గుడ్నూరు గ్రామ రైతులతో కలిసిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం గూడూరు గ్రామంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గం లో పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులు వేస్తుందని తెలిపారు బిఆర్ఎస్ హయాంలో ప్రజలకు నమ్మించి మోసం చేశారని ఆరోపించారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల ఐదు వందల కోట్లతో మొదటి విడుదల లో నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని రాబోయే మూడు సంవత్సరాల లో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఎకరాలలో చేశామని తెలిపారు దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారుసన్న వడ్లకు ప్రభుత్వం ?500 బోనాస్ అందిస్తుందని గత కంటే ఎక్కువ పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూపాయలు 12 ఎకరానికి అందిస్తుందని తెలిపారు మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల న్యాయం కోరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు

## గ్రామ పంచాయతీ లో గోల్మాల్

**25 మంది ఇండ్ల పేర్లు మార్పిడి... వె ల్లడించిన పంచాయతీ కార్యదర్శి....**

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నా ఎంపీవో సురేందర్ రెడ్డి...**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 29 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి (ఇబ్రహీంనగర్) గ్రామం లో డిమాండ్ రిజిస్ట్రేషన్ లో అసె మెంట్లు నెంబర్ లతో ఉన్న యజమానుల పేర్లు ఒక్కసరిగా ఇంటి యజమానుల పేర్లు మార్పిడి అయ్యాయి.ఇదంతా ఇళ్ల యజమానులకే తెలియకుండా జరిగిపోవడం గమనార్హం. బదిలీపై వెళ్లిన కార్యదర్శి చేతివాటం అంటున్న బాధితులు. ఇప్పటి పంచాయతీ కార్యదర్శి 25 మంది ఇండ్ల యజమానుల పేర్లు మార్పిడి అయ్యాయని దీనిపై పంచాయతీ శాఖ అధికారులు పోలీసులు సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు...స్పందించిన ఎంపీవో సురేందర్ రెడ్డి 25 మంది ఇండ్ల యజమానులు ఆవేదన చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



బాధితులు పొనగంటి దేవయ్య

ఇద్దరం అన్నదమ్ముల ఉండగా ఒక్కరి పేరిట ఇల్లు మార్పిడి చేయడంతో తమకు ఇబ్బందులు తలెత్తయని తమకు రావలసిన వాటా కూడా వారి అన్న పేరిట చేయడంతో ఇబ్బందులకు గురైతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు వీలైనంత తొందరలో తమ సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు.



బాధితురాలు.. జూంజు పె ల్లి పోసవ్వ...

తన భర్త 10 ఏండ్ల క్రితం చనిపోయాడని అయిన పేరు మీదనే గరిపట్టి కడుతున్నానని అన్నారు ఇప్పుడు ఆన్లైన్లో మాత్రం వేరే వ్యక్తి పేరు చూపిస్తుందని తమకు న్యాయం జరిగేలా చూడాలి వేడుకున్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు నూకం రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేకపోతున్నారని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక రోజుకు ఒక మాట చెబుతూ ప్రజలకు మోసం చేస్తున్నారని, బిఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయిందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి మంచాల మండలంలోని జడ్పిటిసి,ఎంపీపీ గెలవడంతోపాటు ఎంపిటిసి సర్పంచులు ఎక్కువ స్థానాలు గెలవాలని, అందరూ సమిష్టిగా కష్టపడి గడపగడప తిరిగి రాబోయే స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య ,మాజీ మండల అధ్యక్షులు మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివరాల పాండు, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, యార రాజు,యాట రమేష్,బిక్ష పతి,గౌర వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి ,కారింగు రాజు గౌడ్, జిల్లా, మండల సీనియర్ నాయకులు నిట్టు పాండు,ఐలయ్య,పూర్ణ చంద్ వివిధ గ్రామల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి : మంచిర్యాల, జూలై 29. ఈనెల 31న హైదరాబాద్ లో జరుగు లంబాడి హక్కుల పోరాట సమితి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 31న హైదరాబాదులో జరుగు లంబాడీ హక్కుల పోరాట కార్యక్రమానికి ప్రతి గ్రామం, ప్రతి తండాల నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బాపు నాయక్,అరుణ్ నాయక్, గుగ్లోత్ రఘు నాయక్, సాయినాయక్, గుగ్లోత్ అభినాయక్, శేఖర్ నాయక్, వంశీ నాయక్, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పని చేసిన వారికే పదవులు: కేఎల్ఆర్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో..పార్టీ పదవులు, నామినేటేడ్ పోస్టులు ఆశించే కాంగ్రెస్ ఆశావాహులు తమ పేర్లను రేపటి లోగా అందజేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే పేర్లు ఇచ్చిన కాకుండా ఇంకా ఇవ్వని తుక్కుగూడ కార్యాలయంలో తన వ్యక్తిగత సిబ్బందికి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారని కిచ్చెన్న చెప్పారు. ఆశావాహులు లిస్ట్ ను రెండ్రోజులుగా నటరాజన్ అందజేస్తామని... అందువల్ల ఎవరైనా పదవులు ఆశిస్తే వెంటనే తమ పేర్లను కార్యాలయంలో అందజేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.జిల్లా పదవులు, బ్లాక్ కాంగ్రెస్, మండల, డివిజన్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల పదవులు సహా ఇప్పటికే ఉన్న గ్రామ కమిటీలు, బూత్ కమిటీల మార్పులు- చేర్పులపై గ్రామస్థాయి నాయకులు చర్చించి ఫైనల్ లిస్ట్ ను తీసుకురావాలని కేఎల్ఆర్ కోరారు.

# స్పాట్ అడ్మిషన్లు వినియోగించుకోవాలి

## ప్రిన్సిపాల్ ఎల్ నరేందర్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు) 2025-26 విద్య సంవత్సరానికి సీఈసీ, అకౌంటింగ్, టాక్సేషన్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, ఒకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకై జులై 31వ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ నరేందర్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన పూర్తయ్యాక, అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రదర్శిస్తామని అన్నారు. మార్చి 2025 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వచ్చిన మార్పుల ఆధారంగా అవకాశం ఇస్తామని అన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్, టిసి, బోనో ఫైడ్, క్యాస్ట్, ఇన్కమ్, ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు, వీటితోపాటు జిరాక్స్ రెండు సెట్స్, తీసుకొని రావాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.

## విద్యార్థి భానోత్ వెంకట్ చైతన్య మృతి...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై29.తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన అభ్యాస్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామం మర్రికుంట తండాకు చెందిన భానోత్ వెంకట చైతన్య సోమవారం రాత్రి ఎలకల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న విషయాన్ని తల్లిదండ్రులకు, స్కూల్ యాజమాన్యం ఫుడ్ పాయిజన్ అయిందని సమాచారం తెలియజేయగా తల్లిదండ్రులు హుటా హుటిన విగత జీవిగా ఉన్న తన కుమారుని వద్దకు చేరుకొని కాయ కష్టం చేసి నా కుమారుని ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తుకు చేరుకోవాలని ఆశ పడి ఎలాగైనా నా కొడుకు బ్రతకాలని తల్లిదండ్రులు వరంగల్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా డాక్టర్లు విఫల ప్రయత్నం చేసిన చైతన్య ప్రాణాలు కాపాడలేక పోయినారు, దీనికి అంతటికి కారణం స్కూల్ యాజమాన్యమేనా అని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు భావించి చైతన్య మృత దేహాన్ని తల్లిదండ్రులు వరంగల్ నుండి చైతన్య చదివే తొర్రూర్ అభ్యాస్ స్కూల్ కు తీసుకోవచ్చు స్కూల్ ముందు ధర్నా నిర్వహించినారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.





# చల్లగాల చూడమ్మా...నాగమ్మ

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల వ్యాప్తంగా ఘనంగా నాగుల చవితి వేడుకలను మహిళలు వేకువజమున లేచి పుణ్య స్నానం ఆచరించి నైవేద్యం వండి, నూతన వస్త్రాలు ధరించి పాలు, పువ్వులు, కొబ్బరికాయలతో గట్ల దగ్గర పుట్టల వద్ద, ఆలయాల వద్దకు వెళ్ళి భక్తి శ్రద్దలతో మొక్కులు చెల్లించుకున్నారు.నాగ పంచమి రోజు 12 రకాల సర్పలకు పూజ చేస్తారు.నాగ పంచమి పండుగ సమయంలో 12 పాములను పూజిస్తారు. అనంత్, శేష, వాసుకి, పద్మ, కంబాల్, కర్కోటక్, అశ్వతర్, దృతరాష్ట్ర, శంఖపాల్, కాళియ, తక్షక్, పింగల్ తదితర 12 రకాల పాములను పూజిస్తారు. నాగుల పంచమి రోజు పాములను పూజించే భక్తులకు సర్ప భయం, కాల సర్ప దోషం,పెళ్ళి కానివారికి, సంతానం లేని వారికి దోషం తొలగిపోతాయని నమ్ముతారు.



# బి ఆర్ యస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పులిచెర్ల గ్రామపంచాయతీ. ముఖ్య కార్యకర్తల సమావేశం. గ్రామ శాఖ అధ్యక్షులు. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో.మండల పార్టీ అధ్యక్షులు రవి నాయక్. మాజీ ఎంపీపీ మండల సలహాదారుడు.సుందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే తప్ప. పేద వర్గాలకు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వచ్చే ఇండ్ల.జాబితాలో. కనీసం గుడిసె ఉన్నవారికి. ప్రాధాన్యత.ఇవ్వకుండా. వారికి నచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవ్వడం చాలా బాధ కలిగిస్తావుందని. గుడిసెలు ఉన్న ప్రతి పేదల జాబితా తీసుకొని.మాజీ శాసనసభ్యులు నోముల భగవత్ ఆధ్వర్యంలో. జిల్లా కలెక్టర్ అందజేస్తామని వారు తెలిపారు. మొదటి జాబితాలో. పేదవాళ్లకు వచ్చే విధంగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి. పొదిల. .శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షులు. మాజీ సర్పంచ్. మెండే.సైదులు యాదవ్.పులిచెర్ల సర్పంచ్ ఎంపీటీసీ. సైదమ్మ నాగయ్య పుల్లారెడ్డి.మాజీ సర్పంచ్ వెంకటయ్య . ఉప సర్పంచ్ చిరంజీవి. బుడిగపాక సత్యనారాయణ. ఎల్లయ్య గౌడ్. మెడికల్ వెంకన్న.. పోతునూరు ఎంపిటిసి. తరి.వెంకటయ్య. మండల నాయకులు మద్దూరి.శ్రీనివాస్. సోషల్ మీడియా నాయకులు కొండల్. తదితరులు పాల్గొన్నారు.



## నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు

# నిర్వహించిన జువ్వాడి సోదరులు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 29: పవిత్ర నాగుల పంచమి పర్వధీనం సందర్భన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి సోదరులు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఏఎంసి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఏతి రాజ%శీ% నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చెన్న విశ్వనాధం మచ్చ కవిత సొగ్రబి జిందం లక్ష్మీనారాయణ ఏఆర్ అక్బర్ చింత కింది రూపాలత అశోక్ తదితరులు పాల్గొన్నారు

## పంచభూతేశ్వరి అమ్మవారి ని దర్శిస్తే

# సకల సుఖాలు కలుగుతాయి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 29 హైదరాబాద్ పంచభూతేశ్వరి ఐదు ముఖాలు కలిగిన పంచముఖి వారాహి అమ్మవారు ఎంతో శక్తివంతమైన పంచభూతేశ్వరిగా రహస్యంగా పూజలందుకునే పంచముఖి వారాహి అమ్మవారువిశేషమైన తాంత్రిక శక్తి పూజ విధానంలో అమ్మవారి రహస్య పూజా విధానం ఎంతో ప్రాధాన్యమైనది. అని పరమ యోగి హర్షిత్ మహారాజ్ అన్నారు.పంచభూతాత్మకమైన మహా శక్తి స్వరూపిణి శ్రీ పంచభూతేశ్వరి, పంచభూతాల నియంత్రణ శక్తి శ్రీ పంచముఖి వారాహి అమ్మవారు సప్తమాతృకలు దశమహావిద్యలతో అష్ట భైరవలతో కామాఖ్యా స్వరూపంతో కొలువై ఉన్నారు. కొల్లిపర గ్రామం గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాద్, గాజులరామారం షిరిడి హిల్స్ లో అమ్మవారిని పంచమి తిధి, అష్టమి, చతుర్దశి, అమావాస్య, పౌర్ణమి తిథుల్లో దర్శిస్తే మనకున్నటువంటి కర్మలన్నీ త్వరగా తొలగించబడి అష్టైశ్వర్య సిద్ధి కలుగుతుంది.అని పరమ యోగి హర్షిత్ మహారాజ్ అన్నారు. శ్రీ పంచముఖి వారాహి అమ్మవారికి ప్రీతికరమైనటువంటివి హెూమము, పంచబలి నివేదన, విశేషమైన బలి నైవేద్యాలు.దర్శనం చేతనే సకల అదృష్ట సిద్ధిని ప్రసాదిస్తుంది.అని ఆయన అన్నారు.పంచముఖి వారాహి అమ్మవారు శ్రీ వారాహి అనుగ్రహ పీఠం కొల్లిపర గ్రామం, మరియు హైదరాబాద్ ఈ రెండు పీటలలోనే మనకి దర్శనం ఇస్తారు. అని పరమ యోగి హర్షిత్ మహారాజ్ అన్నారు.





## బిఎల్ఓ బాధ్యతతో అంగన్వాడీలపై అధిక ఒత్తిడి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నల్గొండ జిల్లా బిఎల్ఓ బాధ్యతతో అంగన్వాడీలపై అధిక పని ఒత్తిడి కలుగుతుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ తరపున మన జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సెంటర్స్‌లో ఆయాలు లేక టీచర్లు అన్ని రకాల విధులను నిర్వహించవలసి వస్తుంది అన్నారు. అయినప్పటికీ కష్టపడి బిఎల్ఓ విధులు నిర్వహించినప్పటికీ పారితోషికంలో వ్యత్యాసం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ సెక్షన్లో అంగన్వాడీ టీచర్లని నియమించాలని విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇచ్చే పారితోషకం ఇంతవరకు అందలేదన్నారు. ఈ కార్యక్రంలో అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకట్‌రమణ, కార్యదర్శి మజ్జిగ సునిత, ట్రెజరీ పుట్ట సునిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జులై 29. ప్రభుత్వం మహిళ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. పాత మంచిర్యాల లో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. పనులను వేగవంతం చేసి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## ఉర్దూ మీడియం పాఠశాల అభివృద్ధికి నలభై లక్షల నిధులు మంజూరు.



కోరుట్ల పట్టణం ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం సందర్శించారు.పాఠశాలలో ఎస్డిఎఫ్ పథకం క్రింద నలభై లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా పాఠశాలలో మూడు అదనపు గదుల నిర్మాణం కోసం ముప్పై మూడు లక్షలు మంచి నీరు మరుగు దొడ్ల నిర్మాణం కోసం పదహారు లక్షల రూపాయలు మంజూరు కాగా నిర్మాణ స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు ప్రధానోపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ సొగ్రబి చెన్న విశ్వనాధం ఎంబేరి సత్యనారాయణ ఏఆర్ అక్బర్ జిందం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మిగులు భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి...

.... ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి కోరుట్ల 29 : మిగులు భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు అన్నారు.దమ్మన్నపేట్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు డిండిగాల మురళీ కృష్ణ ఉద్యోగ విరమణ మహెూత్సవ సందర్భంగా ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. భగవద్గీత ప్రదానం చేశారు.ఆయన ఉపాధ్యాయ జీవితంలో చేసిన సేవలు కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, ఇరవై నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొరండ్ల సత్యం రెడ్డి, రంగు రమేష్ గౌడ్, జోంగోని రాజేశం, మ్యాడవరం పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం 30
జులై 2025

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ కోరారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్ లో స్థానిక సంస్థల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల్ పరిధిలో అత్యధిక ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని ఎంపీపీ, జడ్పిటిసి గెలిపే దేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై పనిచేసి రంగారెడ్డి జిల్లా జెడ్పి స్థానాన్ని కైవసం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల్ బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్, బోజి రెడ్డి, ముత్యాల భాస్కర్, నాయని సత్యనారాయణ, జక్కా రవీందర్ రెడ్డి, నిట్టు శ్రీశైలం, దండే శ్రీశైలం, దొండ రమణా రెడ్డి, మొగిలి గణేష్ బిజెపి జిల్లా మండల్, బూత్ అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## గురుకులంలో ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: కాసిపేట, జూలై 29. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని బాలుర గురుకులంలో ఈనెల 31న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూపులో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలతో ఉదయం 9 గంటలకు కళాశాలకి హాజరై సీటు పొందాలన్నారు. పదవ తరగతిలో వచ్చిన మార్కులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తం అని అన్నారు.

## నూతన ఆహార భద్రత కార్డులు పంపిణీ మహోత్సవం కార్యకమం





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి నూతన ఆహార భద్రత కార్డులను (రేషన్ కార్డులు) పంపిణీ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నీటిపారుదల %ం% పౌరసరఫరాలశాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,నల్గొండ ఇన్చార్జ్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందురు జైవిర్ రెడ్డి విచ్చేసి నూతన రేషన్ కార్డ్ పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమం లొ నూతన రేషన్ కార్డు పంపిణి చేయడం జరిగింది.

## వాహనదారులను హెచ్చరించిన ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 29 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలో రోడ్డు పై వెళ్తున్న ట్రాక్టర్లు,ఆటోలు భారీ సౌండ్ బాక్స్ లు పెట్టుకుని అధిక శబ్దాలతో మ్యూజిక్ ప్లే చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే,వారి పై తగిన కఠిన చర్యలు తీసుకుంటాంని హెచ్చరించారు.రద్దీ ప్రాంతాలలో ద్విచక్ర వాహనదారులు అధిక వేగంతో వెళ్లరాదని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు.



## కందుకూరి బాలరాజు కుటుంబానికి డప్పు కళాబృందం చేయూత

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాలరాజు గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలిసినదే. తోటి డప్పు కళాబృందం బాలరాజ్ కుటుంబానికి సహాయం చేయాలని సంకల్పంతో మంగళవారం వారి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన అంబేద్కర్ డప్పు కళాబృందం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి తాండ్ర అంబేద్కర్ టీం సభ్యులు మహేష్, రాజు,కృష్ణ, వంశీ, శశి, శివలింగం, వంశీ తదితరులు పాల్గొన్నారు.





## కాలువ లొ జారి పడిన వారు తనను తాను రక్షించుకోవడానికి తాళ్లను ఏర్పాటు చేసిన హాలియా సి ఐ, ఎస్సై

మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సపాలిటీలొ ఎడమ కాలువ యందు.హలియసీఐ,ఎస్సై,ఆదేశాల మేరకు ఎడమ కాలువ యందు.ప్రమాదవశాత్తు ఎవరు కాలు జారిపడిన. అనుకోకుండా ఏప్రమాదం జరిగినా. తనను తాను రక్షించుకోవడం కోసంకాలువపై ప్లాస్టిక్ డబ్బాలతో మరియు డిప్ పైపులతోఅవతలికి ఇవతలకి భారీగా కట్టినటువంటి. (ఆపదమిత్ర జిమ్ శివ. ఆపదమిత్ర .మామిడి లక్ష్మణ్. ఆపదమిత్ర తారి అశోక్‌కుమార్ పాల్గొనడం జరిగింది.



## మూతి వాపు టీకాలు గొర్రెలకు తప్పనిసరిగా వేయించాలి

### జిల్లా పశు వైద్య అధికారి డా: మధుసూదన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మూతి వాపు టీకాలు గొర్రెలకు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్య అధికారి మధుసూదన్ అన్నారు. బుధవారం మూతి వాపు టీకాల కార్యక్రమం. ఇబ్రహీంపట్నం మండలంలో 2,700 గొర్రెలకు, యాచారం మండలంలో 1500 గొర్రెలకు , మంచాల మండలంలో 11 గొర్రెలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముతివాపు గొర్రెలలో వచ్చే వైరస్ వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని, నిర్లక్ష్యం చేస్తే గొర్రెలలో మరణాలు కూడా సంభవించే అవకాశం ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత టీకాలను తప్పనిసరిగా గొర్రెలకు టీకాలను వేయించుకోవాలని అన్నారు. మూతి వాపు సోకిన గొర్రెలు విపరీతంగా జ్వరం రావడంతో, నోటి లోపల పండ్లు రావడం, నాలుక నీలి రంగులోకి మారడం, సొల్లు రావడం, కాళ్లలో నొప్పులు రావడం, మేత తినకపోవడం, వీటి వలన మరణాలు సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. గొర్రెల మంద చుట్టూ పొదలు చెట్లు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గాలి వీచే ఎత్తు ప్రదేశాలలో మందను ఉంచాలని అన్నారు. సాయంత్రం వేళలో వావిలాకు పొగ పెట్టడం ద్వారా దోమ కాటు తక్కువ కావడం వల్ల మూతి వాపు తక్కువగా వస్తుందని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు వేయించిన ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.